# టమాట పంటలో సస్య రక్షణ పద్ధతులు




1. **ఎత్తు మడులలో పంట సాగు చేయడం** వలన నీరు పారుదల వ్యవస్థను మెరుగుపరుస్తుంది, కావలసిన మోతాదులో గాలిని మట్టిలో ఉంచి భూమి సామర్థ్యాన్నిపెంచి నేలకు మంచి పరిస్థితులను కలిపిస్తుంది.



2. **జీవన ఎరువులను వాడడం (ట్రైకోడెర్మ, సూడోమోనాస్):** ముఖ్యంగా నేలలో ఉన్న చీడ పీడలను నివారించి ప్రభావవంతమైన జీవన ఎరువులను అందిస్తుంది. మొక్కలపై వ్యాధి నియంత్రణతోపాటు మొక్కల వృద్ధికి సహాయపడుతుంది.



3. **ఆచ్ఛాదన:** భూమిని కలుపు రాకుండా కప్పిఉంచడం. ఇలా చేయడం వలన కలుపు మొక్కలను నియంత్రించి భూమిలోని తేమను కాపాడి నేల కోతనుండి కాపాడుతుంది.




4. **మొక్కల మధ్య దూరం 45-60 సెం. మీ మరియు మడుల మధ్య దూరం 1-1.5 మీ. పాటించాలి.** ప్రతి మొక్కకి కావలసిన మోతాదులలో పోషకాలు అందుతాయి,సులువుగా వ్యాధి నిర్వహణ చేసి అధిక దిగుబడిని పొందుతారు.



5. **వేప పిండిని నేలలో వేయాలి.** ఈ సేంద్రియ ఎరువు మొక్కల వేర్లను నెమటోడ్ల నుండి రక్షిస్తుంది. ఇది పురుగు మందుల లక్షణాలతో సహజ ఎరువుగా కూడా పనిచేస్తుంది.



6. **ఎకరాకు 4 నుండి 8 టన్నుల పశువుల ఎరువును భూమికి అందించాలి.** నేలలో జీవన ఎరువులను పెంచుతుంది. నత్రజనిని భూమికి సహజంగా అందిస్తుంది. నీరు మరియు పోషకాలను నిలుపు కోవటానికి సహాయపడుతుంది. భారీ నేలలను విచ్ఛిన్నం చేయడానికి సహాయపడుతుంది.



7. **నాణ్యమైన నారును ఎంచుకోవాలి.** దీనివలన మొక్కలు ఏకరీతి పెరుగుతాయి, తెగులు మరియు పురుగుల నిరోధకత శక్తి వలన అధిక దిగుబడి వస్తుంది.



8. **నీరు అందించడానికి డ్రిప్పు పైపులను ఉపయోగించాలి.** డ్రిప్పు వలన నీటిని మరియు ఎరువులను మొక్క మొదలు భాగంలో అందించి ఉష్ణోగ్రత మరియు తేమను నిర్వహిస్తుంది. పంట నాణ్యతను మెరుగుపరిచి, ఉత్పత్తిని పెంచుతుంది.




**9. ఎరువులను నీటి ద్వారా అందించాలి.** మొక్కకు పోషక లభ్యతను పెంచుతుంది.పంట పెరుగుదల మరియు దిగుబడిని ప్రభావితం చేయకుండా 20-40% ఎరువులు ఆదా చేస్తుంది. పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించండి. పోషకాలను భూమి పొరలలోనికి పోకుండా చేస్తుంది.




**10. సుక్ష్మ పోషకాల కోసం నైట్రేట్, కాల్షియం, మగ్నిసియంను పిచికారి చేయాలి.** ఇవి అధిక దిగుబడిని, స్థిరమైన వృద్ధిని ప్రోత్సహిస్తాయి మరియు పంట నాణ్యతను పెంచుతాయి.



**11. ఎర్ర నల్లి నివారణకై సల్ఫర్ ను వాడాలి.** దీనివలన పంట నష్టం తగ్గి నాణ్యమైన దిగుబని పొందవచ్చు.



**12. రసం పిల్చే పురుగుల నివారణకై ఎకరాకు 5 నుండి 8 పసుపు, నిలం రంగు జిగురు అట్టలను అమర్చాలి.** ఇవి పురుగులను ఆకర్షించి, పంట నష్టం నుండి కాపాడతాయి.



**13. ఎకరాకు 2 లింగాకర్షక బుట్టలను అమర్చాలి.** ఇవి రెక్కల పురుగులను సంతానోత్పత్తి కాకుండా నియంత్రించి, మొక్కలను మరియు కాయలను నష్టం కాకుండా చేస్తాయి.




**14. రసం పిల్చే పురుగుల తగ్గించడానికి వేప నూనేను పిచికారి చేయాలి.** ఇది పంట పెరిగే దశలో మాత్రమే వాడాలి.




**15. పొలం చుట్టూ రక్షక పంటలను మరియు పంట మధ్యలో ఎర పంటలను పెంచాలి.** ఇవి వేరే పొలం నుండి సంక్రమించే పురుగులను నియంత్రించి ప్రధాన పొలాన్ని కాపాడుతాయి.



**16. వారానికి ఒకసారి పంటపై పురుగుల నియంత్రణ కోసం నివారణ చర్యలు చేయాలి.** సరైన సమయంలో ఈ పధతులు చేపడితే పంట సకాలంలో మంచి దిగుబడులు పొందవచ్చు.



**17. దీపపు ఎరలను పొలంలో అమర్చాలి.** పురుగుల ఉద్రుతిని తగ్గించి తక్కువ ఖర్చుతో మంచి సస్యరక్షణ చేయాలి.



**18. కాయలను గ్రేడింగ్ మరియు సార్టింగ్ చేయాలి.** దిని వలన రైతు దిగుబడులకి మంచి విలువ వస్తుంది మరియు మంచి ఆదాయం పొందుతారు.



**19. తెగుళ్ళు సోకిన మొక్క యొక్క క్రింది భాగాలు మొక్కనుండి వేరుచేయాలి.** దీనివలన ఆరోగ్యంగా ఉన్న మొక్కలకు తెగులు సోకకుండా పంటను కాపాడవచ్చు.



**20. మొక్కలు నేలకు తగలకుండా కర్రలను మొక్కలకు కట్టాలి.** దీనివలన మొక్క ఏపుగా పెరిగి తెగుళ్ళ ఉధృతి తగ్గి మంచి దిగుబడులు వస్తాయి.